# మనసు పేరు మల్లిమొగ్గ

వడలి రాధాకృష్ణ




**"యక్స్క్యూజ్‌మీ... ఇక్కడ మన్విత గారంటే ఎవరు మేడమ్".**

**"ఏం చేస్తారట" చేసుకుంటూన్న పని నుండి దృష్టి మళ్ళించి అతని వైపు చూస్తూ అంది.**

**"ఎకౌంటెంట్‌ట"**

ఒక్కసారి చుట్టూ పరికించి చూసింది. ఆ బ్యాంక్ సిబ్బందిలో లేడీ తానొక్కతే. గమనించలేని అతన్ని చూస్తే నవ్వు వచ్చింది.

"మన్విత మేడమ్ కావాలి' తడబడుతూన్న గొంతుతో రెండోసారి రెట్టించాడు.

"యస్... ఐయామ్ మన్విత".

"లాకర్ ఆపరేట్ చేయాలి".

"ఒన్ మినిట్! అసలు ఈ బ్యాంక్‌లో మిమ్మల్ని చూసిన గుర్తులేదు. లాకర్ ఎప్పుడు తీసుకున్నారు".

"చాలా కాలమైంది. ఈ మధ్య నాలుగైదుసార్లు ఆపరేట్ చేశా మేడమ్! సుబ్రమణ్యం సార్ తీసేవారు. అడిగితే ఈ రోజు ఆయన లీవ్ అన్నారు".

"జస్ట్ ఎ మినిట్" లెడ్జర్‌లో సిగ్నేచర్ టాలీ చేసుకొని వచ్చిన ఆ కస్టమర్ సంతకం తీసుకొని మాస్టర్ కీతో స్ట్రాంగ్ రూం వైపు నడిచింది మన్విత.

వెనుకగా ఆమెను అనుసరించాడు.

"కీ నెంబర్ సిక్స్టీ త్రీ కదూ!" అడిగింది.

"కాదు థర్టీ సిక్స్" అన్నాడు.

అంటూన్న అతని కళ్ళలో కొంటెతనం గమనించింది మన్విత.

"మీరు లెడ్జర్‌లో సైన్ చేసింది సిక్స్టీ త్రీ లాకర్‌కి".

"కానీ నాకు కావాల్సింది నెంబర్ థర్టీ సిక్స్".

"అది నా పర్సనల్ లాకర్".

"అందుకే.... నేను ఆపరేట్ చేయాలనుకున్నది".

"నా నెంబరు మీకెలా తెలుసు" అడిగింది ఆశ్చర్యంగా.

"తెలుసు" ఆమె ఒంటి సైజుల్ని కళ్ళతోనే కొలుస్తూ అన్నాడు.

"ఏయ్ మిస్టర్... వాటీజ్ దట్ ఫాల్స్ లుక్".

నవ్వాడు కొంటెతనం తాండవించేలా.

"మీ పద్ధతి అర్థం కావడంలా" అదే మూడ్‌తో అంది.

"అర్థం అవుతుంది. ముందర వచ్చిన పని కానీయండి."

మొత్తానికి సిక్స్టీ త్రీ లాకర్‌ని ఆపరేట్ చేసి వెనుదిరగపోయింది.

"మేడమ్ అంతా వేకెంట్‌గా ఉంది. ఇది ఒక్కటే ఉంది" ఖాళీగా ఉన్న లాకర్ లోపల దొరికిన ఓ కాగితాన్ని తీస్తూ అన్నాడు.

"లోపల ఏముందో మేం చూడం... ఆ విషయం మాకనవసరం సార్".

"చూడండి" కాగితాన్ని ఈయబోతూ వేడికోలుగా అన్నాడు.

"మరలా ఇదేమిటి" అర్థం కాక అడిగింది.

"చూడండి ప్లీజ్. దాంట్లో ఏముందో నాకు తెలియదు".

విప్పింది... ఒక్కసారి తీసుకోవాలా మానాలా అని తటపటాయించి.

"ఏయ్ మిస్టర్ వాట్ నాన్‌సెన్స్ దిసీజ్! మేనేజర్‌కి కంప్లైంట్ చేస్తా!"

"అరుస్తున్నారు. అసలు ఏముంది దానిలో" ఆశ్చర్యంగా అడిగాడు.

చూపించింది.

"మన్వీ డార్లింగ్ ఐ లవ్ యూ... రాహుల్"

"ఓస్... ఇంతే కదా!"

"అంటే"

"ఇంకేం అబ్యూసింగ్ లాంగ్వేజో అనుకున్నా".

"మిస్టర్ ఇది బ్యాంక్... డోన్ట్ ఫర్‌గెట్".

"అయితే బయట ఫరవాలేదా.... మీ ఇల్లు అయితే మరీ మంచిదా!"

"అరుస్తా".

ఆమె నోటి నుంచి వస్తూన్న శబ్దం బయటకు రాకుండా ఆమె పెదాలను తన పెదిమలతో కప్పేశాడు చటుక్కున.

విడుల్చుకోబోయింది... వినే స్థితిని దాటిపోతున్నాడు.

పెనుగులాడబోయింది.... పెద చెవిని పెడుతున్నాడు.

రెప్ప పాటులోని అతని చొరవకి ఖిన్నురాలయిపోయింది.

అరవబోయిన అధరాలను అదిమి పట్టేసరికి విడిపించుకొనే ప్రయత్నంలో పట్టు తప్పి పడబోయింది.

క్షణకాలం ఆధారం కోసం అతని చుట్టూ పెనవేసుకున్నాయి ఆమె చేతులు. ఎక్కడెక్కడో... దేనికోసమో తడుముకున్నాయి అతని చేతులు.

కెవ్వుమనబోయింది.

చటుక్కున హత్తుకున్నాడు.

మరింత దగ్గరయింది.

సంగతి పిరుదుల దాకా వచ్చేసింది.

తెలియని మైకం కమ్ముకొంది ఆమెలో.

వద్దనుకుంటూనే... కావాలనుకొనే భావన ఆమెలో.

బిగిసిన బాహు బంధం నెమ్మదిగా విడివడసాగింది.

ఆరిన పెదాలు అతనిలోని ఉద్రేకాన్ని తెలియజేస్తున్నాయి.

నెమ్మదిగా జారిన చున్నీని సరిచేసుకుంది.

"నీ పేరు రాహుల్ కదూ!" నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అంది.

"థ్యాంక్స్"

"దేనికో".

"గుర్తుంచుకున్నందుకు".

"అంతలేదులే! అయినా ఇదుందిగా!" లెటర్ వైపు కోపంగా చూస్తూ అంది.

"చింపకండి ప్లీజ్! అది నేను వ్రాసింది కాదు".

మరి ఎవరు అన్నట్లు ముఖంలోకి చూసింది.

"నా మదిలో విరిసిన ప్రేమ జాతం అది".

"మది అంటే సిక్స్టీ త్రీ అనుకుంటా" కరుగ్గా అంది.

"మేడమ్ మీ మైండ్ చాలా షార్ప్".

"షటప్".

"కోపంలో అమ్మాయిలు చాలా అందంగా ఉంటారని ఎవరో చెబితే విన్నా. ఇప్పుడు కళ్ళారా చూస్తున్నా".

స్ట్రాంగ్ రూమ్‌లో ఇంత స్ట్రాంగ్ ఈవెంట్ జరిగేసరికి బిత్తరపోయిన మన్విత తేరుకొని బయటపడింది చటుక్కున.

"మేడమ్ సాయంత్రం ఏడు గంటలకి ఇంటికి వస్తున్నా!" నెమ్మదిగా అంటూన్న అతని మాటలు పెద్దగా విన్పించలేదు ఆమెకు.

"చెదిరిన జుట్టు... నాకు ఫరవాలేదు... చూడ్డానికి బయటవాళ్ళకి బాగుండదనుకుంటా" కోంబ్ ఈయబోతూ అన్నాడు.

విన్పించుకొనే స్థితిలో లేదు.

నడూస్తూన్న ఆమెలో ఎన్నడు కాంచని ఆడదాని అందాలు కన్పిస్తున్నాయి అతనికి.

"థ్యాంక్స్ మేడమ్! లాకర్ ఆపరేట్ చేసి పెట్టినందుకు" ఆమె కెదురుగా కుర్చీలో కూర్చుంటూ అన్నాడు.

తన పనిలో నిమగ్నమై ఉన్న ఆమె ఆ మాటల్ని పట్టించుకొనే స్థితిలో కనబడటంలేదు అతనికి.

"సారీ!" అనబోయాడు.

"సత్యం! రెండు టీలు తీసుకురా!" బోయ్‌ని పిలిచింది తను పని చేసుకుంటూనే.

"యాహూ..." ఒక్కసారి అరవాలనిపించింది అతనికి. తమాయించు కున్నాడు.

ఎదురుగా ముగ్ధమందారం... స్వచ్ఛంగా విరబూసినట్లుంది.

"థ్యాంక్స్ మేడమ్. సాయంత్రం ఏడు గంటలకు కలుస్తాను తమర్ని" త్రాగిన టీ కప్పుని టేబుల్ మీద పెడుతూ అన్నాడు.

"మంచి మనిషికి ఒక్కసారి చెబితే సరిపోతుంది." టేబుల్ మీదకు వచ్చిన విత్‌డ్రాయల్ ఫాంని కన్‌ఫాం చేస్తూ అంది.

"మీరు మంచి మనిషి అని తెలుసు మేడం... బై!" అడుగులో అడుగు వేసుకుంటూ

## పాపకు దక్కిన పుణ్యఫలం



ప్రపంచఖ్యాతి చెందిన బంగారం అమ్మకం పెంపుదల చేసే పద్ధతి ప్రతి ఏడూ దుబాయ్‌లో పెద్ద పండగలా జరుగుతుంది. 2005 లో జరిగిన ఈ పండగ విశేషమేమంటే కేరళకి చెందిన 9 సంవత్సరాల పాప సుమారు 60 మిలియన్ (6 కోట్లు) రూపాయలు ఖరీదు చేసే 100 కేజీల బంగారం గెలుచుకోవటమే. 3000 రూపాయలు కూపను కొని షకీబా తండ్రి అశీఫ్ లాటరీలో పాల్గొన్న ఫలితమే ఈ గెలుపుకి దారితీసింది. షకీబా తల్లిదండ్రులు కేరళలో మాలాపురానికి చెందినవారు. అశీఫ్ కేరళ నుండి దుబాయ్‌కి 8 సంవత్సరాల క్రితం వచ్చి ఒక కన్‌స్ట్రక్షన్ కంపెనీలో చిన్న ఉద్యోగం చేస్తున్నాడు. తమ దుబాయ్ రాక వారి అదృష్టాన్నే మార్చేసింది అంటాడు అశీఫ్. షకీబా మాత్రం నీవు గెలుచుకున్న బంగారంతో ఏమి కొనుక్కుంటావు? అని అడిగితే ఎన్నో కొత్త డ్రెస్సులు, స్నేహితులకు స్వీట్లు అని అమాయకంగా జవాబు చెపుతోంది. ఎన్నో అంటే సరిగ్గా ఎన్నిఅని తరచి అడిగితే రెండూ అని నవ్వుతూ సమాధానమిస్తోంది షకీబా. నీవు గెలుచుకున్న బంగారం విలువ ఎంతో తెలుసా? అని అడిగితే ఆ విషయం తనకి తెలియదుగానీ 100 కేజీలంటే చాలా బంగారం అని మాత్రం తెలుసు అని అంటోంది షకీబా. తండ్రి అశీఫ్ మాత్రం ఇదంతా అల్లా దయ అని, తను మాత్రం ఎప్పటి లాగానే ఉద్యోగం చేసుకుంటాననీ చెపుతున్నాడు.

**– వి.కె. మోహన్**

# మౌన సంగీతం



**ఏదో అక్షర రాగాలాపన**
**అర్ధరాత్రి నన్ను మేల్కొలుపుతుంది**
**పదాల పిట్టలు గుంపులు**
**గుంపులుగా ఎగిరొచ్చి**
**గుండె గూటిలో గుసగుసలాడి**
**వెన్నెల దీపాన్ని వెలిగిస్తాయి**
**నిశ్శబ్ద నిశీథి తెరపై**
**శబ్ద చలన భావుకతా దృశ్యం**
**మనోవేదికపై ముద్రితమవుతుంది**
**అవిశ్రాంత పోరాట యోధుల్లో**
**అజరామర స్నేహ సింధువుల్లా**
**పాటల తేటకై పలకరిస్తాయి**
**సెలయేటి నిర్మల నురుగల్లా**
**పిల్లతెమ్మెర చల్లని తరగల్లా**
**చిగురాకు చిరుగాలి సవ్వడిలా**
**రాగాల తోరణాల రమ్య భావాలై**
**గుండె ద్వారానికి వేలాడుతుంటాయి**
**వెన్నెల వెల్లలో తడిసిన మరందారాలై**
**కారుమబ్బుల్లో కాంతి సింధూరాలై**
**అక్షర రసాత్మకతను వెదజల్లుతాయి**
**కష్టాల కన్నీటి కడవల్ని**
**కావడి కొయ్యలో ఇముడ్చుకొని**
**చీకటి గుండెల్లో కార్తీక**
**దీపాలవుతాయి**
**సైబీరియా నుండి వలస వచ్చిన**
**పక్షుల్లా**
**మనసు వృక్ష శాఖలపై**
**మౌన మునులై తపిస్తాయి**
**పైరుగాలి లాలిత్యాన్ని మోసుకొచ్చి**
**అలసిన మదిలో అమృత ధారలు**
**చిలికి**
**వసంత ఋతురాగాలు వినిపిస్తాయి.**

**- సి. కామేశ్వరరావు**

బయటకు వెళుతున్న అతన్ని చూస్తే హీరోయిజం కనబడుతోంది ఒక యాంగిల్లో ఆమెకు.

దృష్టి లెడ్జర్ వైపు మరల్చింది.

అసంకల్పితంగా చేయి పెదాలను తాకింది.

పెదిమలు పెదిమల్ని పెనవేసేసరికి తనువు దేనికోసమో తపించుచున్నట్లనిపించింది.

కుర్చీలో కూర్చుందే గాని తడమబడ్డ అందాలు తిన్నగా ఉండనీయడం లేదు ఆమెను.

అటూ ఇటూ కదిలింది. మనసులో ఏవేవో భావాలు.

ఓపలేని కాలం వచ్చినట్లుంది.

టైము చూసుకుంది. మధ్యాహ్నం పన్నెండు.

"అబ్బా! ఏడుకి... ఏడుగంటలుంది ఇంకా".

తీయగా మూలిగింది పరువం.

మరలా... మరలా చేతి వాచీని చూసుకుంది.

ఇందాకటికన్నా సెకన్ల ముల్లు నెమ్మదిగా పరుగెత్తుతున్నట్లుంది. పైకి చూసింది.

నెత్తి మీద వెలుగుతున్న ట్యూబ్‌లైట్ కాంతి రెట్టింపు అయినట్లుగా ఉంది ఆమెకు.

❋ ❋ ❋

"మన్వితగారూ! గుడ్ ఈవెనింగ్!"

"స్కూటర్ రోడ్డు మీదే ఉంచడం మంచిది కాదనుకుంటా" గేట్ తీస్తూ అంది.

"యాహూ...." అరవాలనుకున్నాడు మళ్ళీ.

ఎంత బ్యాచిలర్ అయినా అదేదో ఈగో వచ్చి అడ్డుపడింది.

సర్దుకొని నడిచాడు లోపలికి.

"మీ బ్యాంక్ సిస్టమ్స్ లాగే, బ్యాంక్ ఆఫీసరు గారి ఇల్లు కూడా యాక్సెప్టెబుల్‌గా ఉంది" ఇల్లుని పరికిస్తూ అన్నాడు.

"థ్యాంక్స్"

"మిమ్మల్ని డిస్ట్రబ్ చేశాననుకుంటా!"

"నో... నాట్ ఎట్ ఆల్. అసలు రోజూ ఇంటికి వచ్చేసరికి రాత్రి ఎయిట్ అవుతుంది. కానీ ఈ రోజు సిక్స్‌కే వచ్చేశాను".

"మీ టేస్ట్‌కి హాట్సాఫ్! రియల్లీ మార్వెలెస్ డెకరేషన్".

"ఏమిటి?" కళ్ళలోకి చూస్తూ అంది.

"ఈ ఇంట్లో ఎక్కడ ఉండాల్సినవి అక్కడ ఉన్నాయి. మార్వెలెస్ టేస్ట్!".

"ఆ మాట అన్నింటికీ వర్తిస్తుందనుకుంటా" ఓరకంట చూస్తూ అంది. నవ్వాడు చిన్నగా.

చిన్నదైన ఆ నవ్వులో పెద్ద పెద్ద అర్థాలు అన్వయించుకోసాగింది.

"మీరు ఒక్కరే కనబడుతున్నారు. మీ పేరెంట్స్...."

మమ్మీ డాడీ నా మేరేజ్ సెటిల్‌మెంట్ విషయమై నల్గొండ వెళ్ళారు. రెండు రోజుల వరకు రావడం కుదరదని ఇప్పుడే డాడీ ఫోన్ చేసి చెప్పారు.

"..........."

"మీరు మంచి టేస్ట్ ఉన్న మోడ్రన్ లేడీ... యామ్ ఐ కరెక్ట్" మాటలు పొడిగించాలని అన్నాడు.

"యస్... నాకు ఈ టైప్ ఆఫ్ శారీస్‌లలో ఉండటం చాలా ఇష్టం. కానీ చుడీదార్లు అలవాటయిపోయాయి.

ఈ రోజే నచ్చిన చీరను కట్టుకున్నాను" ఒంటిని అల్లుకుపోయిన తెలుపు మీద ఆకుపచ్చ చుక్కల చీరను చూసుకుంటూ అంది.

"........."

"ఆఫీసు నుండి వస్తూ మల్లెపూల కోసం ఎంతగానో ట్రై చేశా. ఏమిటో ఒక్క దుకాణంలోను దొరకలేదు. చివరికి ఒన్‌కి టెన్ రుపీస్ ఇస్తేనేగాని ఇవి నా జడని కొలువు తీరనన్నాయ్."

"మీ చేత కొనిపించుకున్నందుకు చాల లక్కీ అవి".

"ఎందుకో".

"పుట్టిన ప్రతి పూవూ పులకింపబడాలనుకుంటుంది. ఆల్ ది బెస్ట్ వాటికి".

"మరి నాకో"

"విషింగ్ ఆల్ సక్సెస్".

"........"

"బైదబై.... నా గురించి చెప్పనే లేదు. ఐయామ్ రాహుల్. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇన్ సీమన్స్".

"ఊహూ..." ఆరంజ్ జ్యూస్ గ్లాస్‌తో ఇస్తూ అంది.

"సీడీ కేసెట్స్ చాలా ఉన్నాయ్! మీ టేస్ట్ ఎలాంటిదో చూదొచ్చా!!"

సీడీ ప్లేయర్‌లో క్యాసెట్‌ని కన్‌ఫాం చేసి ఆన్ చేశాడు.

"కోకా రైకా కలవని చోటా..." బంగారు కుటుంబం సిన్మాలో డ్యూయెట్ వస్తోంది. యమున రాజ్‌కుమార్ పోటీపడి నటిస్తున్నారు.

నిజమైన కొత్త జంటను మురిపిస్తున్నారు. శోభన సన్నివేశాన్ని పండిస్తున్నారు.

హీరో ఆమె అందాల్ని తనివితీరా తడుముతున్నాడు.

ఎక్కడెక్కడో చేతులు వేస్తున్నాడు.

రెచ్చిపోయి హత్తుకుపోతున్నాడు.

తనేమి తక్కువా అన్నట్లు పూలచెండులా చుట్టుకుపోతోంది.

తనకంటూ ఏమీ దాచుకోకుండా ఆక్ర మింప జేసుకుంటోంది.

"ఇంకా... ఇంకా" అంటూ హత్తుకు పోతోంది మత్తును ఒలకబోస్తూ.

హత్తుకుపోతూ హద్దులు చెరిపేసుకోవ దాలు..

ముద్దులతో ఒకరి నొకరు ముంచెత్తుకోవ దాలు...

కసి నిండిన కళ్ళతో కబుర్లు చెప్పుకోవ దాలు..

స్క్రీన్ మీద ఏమిటేమిటో జరిగిపోతు న్నాయి.

ఒక్కసారి మాటల ప్రపంచంలోంచి నిశ్శబ్ద ప్రపంచంలోనికి ఒదిగి పోతున్నట్లుంది.

తెలియని లోకం తమని తన్నుకుపోతున్నట్ల నిపిస్తోంది.

చటుక్కున చూసేసరికి గాలి ఆగిపోయిన ట్లుంది రాహుల్‌కి.

పరికిస్తే గాలికూడా చొరబడనంత దగ్గరలో మన్విత.

పెదాలకి పెదిమలను ఆన్చింది.

అధికారికంగా లోపలకు లాక్కొంది.

యాక్షన్‌కి రియాక్షన్.

ఆశ్చర్యపోయాడు. ఏదో అనుకొని ఇక్కడి కొచ్చాడు.

ఊహలకి ఊపిరి వచ్చినట్లయింది.

నెమ్మదిగా అతనిలో జైత్రయాత్ర ప్రారంభ మైంది. ఆక్రమిత ధోరణి కదలాడుతోంది.

మీదకు లాక్కున్నాడు ఆమెను. కాదనలేదు.

యమునను మించిపోతోంది. ఏదో మాట్లాడబోయాడు.

మాట్లాడనీయలేదు. ఎక్కడెక్కడో చేతులు నర్తిస్తున్నాయ్. తమకంతో తపించిపోతోంది.

నలుగులాటల మధ్య నలగలేక వస్త్రాలు దేవతా వస్త్రాలుగా మారిపోతున్నాయ్.

అక్కడి రాజ్‌కుమార్ తను అయిపోయాడు.

"మన్వీ... కలా... నిజమా"

"ఇప్పటికి కలే... ఇక నిజమవ్వాలి"

ఆశగా చూశాడు.

తీపి వేదన కనబడింది ఆమె చూపులో.

తృప్తిగా చుట్టుకున్నాడు. తన్మయత్వంతో ఒదిగిపోయింది.

స్వర్గ ద్వారాలు తెరుచుకున్నట్లయింది.

రెండు ఒకటిగా మారింది.

ఉచ్వాస నిశ్వాసలు పెల్లుబుకుతుంటంతో తాపాలు ఎగిసిపడుతున్నాయి. ఘర్షణ ఎగిసి పడుతూన్న కెరటమయితే... వెనుక ఒకదాని




**ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాల రాజమండ్రిలో 33వ సరస్వతీ సపర్యా మహోత్సవముల సందర్భంగా "బృందావనం-సాహితీరూపకం" ప్రదర్శనలో గణాచార్యులుగా- డా. రాణిసుబ్బయ్య దీక్షితులు- కళాశాల రీడర్, యశోదగా - డా. ఎ.ఎస్.వి. మహాలక్ష్మి - ప్రిన్సిపాల్- కళాశాల, మధ్యలో రేవతిగా - శ్రీమతి కొల్లేపల్లి రత్నావతి- కళాశాల మేనేజ్‌మెంట్ డైరెక్టర్. దేవకీ దేవిగా- డా. ఎమ్. లక్ష్మి- కళాశాల రీడర్, ఉద్ధవుడు - శ్రీ అప్పన రామచంద్ర రాయ్- రిటైర్డ్ సూపరెంటెండెంట్, వృద్ధ గోపిక - బత్తుల సూర్యకాంతం- హాస్టల్ సూపరిండెంటు మరియు ఇతర సభ్యులు.**

వెంట మరొకటి ఒక్కొక్కటిగా దూసుకు వస్తున్నాయి.

సర్వమూ తనదేనంటూ మగతనం ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తుంటే ఆడతనం ప్రతిఘటన చేస్తోంది. తాప పరితాపాల ముందు అగ్ని పర్వతాలు కూడా చిన్న గీతలుగా మారిపోతున్నాయి.

రాజీ పద్దామంటూ సర్దుకొని ఒత్తిగిలేసరికి గోడ గడియారం 'శుభం' అంటూ పన్నెండు గంటలు కొట్టింది.

లేచేసరికి గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు రాహుల్. ఆ గుర్రు అంటే ఎందుకో తెలీదుగాని ముందర నుండి చాలా ఇష్టం మన్వితకి.

తాము ఇద్దరూ ఒకటైన ప్రతిసారీ ఇలా తృప్తిగా గుర్రుపెట్టి నిద్రపోతుంటాడు.

చూసుకొనేసరికి చిందరవందరగా ఉంది పరిస్థితి. ఉండీలేని వాటి మధ్య ఇద్దరి స్థితీ అందమైన జుగుప్సగా ఉంది. ఇద్దరికీ అది ఓ అందమైన రాత్రి.

ఒక్కసారి రాహుల్ కట్టిన తాళిబొట్టును మెడలో చూసుకొంది మన్విత. మసక వెలుతురులో కూడ అది ఎన్నడూ లేనంతగా మెరుస్తోంది.

ఆ రోజు ఉదయం నుండి అతను చేసిన చిలిపి చేష్టల్ని తలుచుకొనేసరికి హృదయం ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయింది ఆమెకి.

ఆనాడు తనకు పద్దెనిమిదేళ్ళు నిండగానే హడావిడిగా వచ్చి మనం పెళ్ళి చేసుకుందామా అని అడిగాడు రాహుల్.

ఎందుకో ఆలోచించి చెప్తా అనలేదు.

వెంటనే "ఊ" అంది తను.

హడావిడిగా మొత్తానికి పెద్దవాళ్ళని ఒప్పించి పెళ్ళి చేసేసుకున్నాడు.

ఇన్నాళ్ళకి ఇద్దరూ సంపాదనపరులైన తరువాత ఆలోచిస్తే మొదట 'ఐ లవ్ యూ' అని కదా చెప్పాలి. పెళ్ళి చేసుకుందాం అని ఎందుకన్నాడూ... తను 'ఊ' ఎందుకు అనేసింది అనిపించింది. అదే మాట అతన్ని అడిగింది.

"పోనీ! ఇప్పుడు నాకు టైముంది ప్రేమిం చనా!!" అని అడిగాడు.

ఆనందంగా "ఊ" అనేసింది తను.

అప్పటినుండి ఇలా ప్రేమిస్తూనే ఉన్నాడు.

కవ్విస్తూనే ఉన్నాడు... లాలిస్తూనే ఉన్నాడు.

గుర్రు ఎక్కువయిన రాహుల్‌ని చూస్తుంటే ప్రేమ తన్నుకొస్తోంది మన్వితకు.

జడలోంచి జారిన మల్లెల్ని దోసిట్లోకి తీసుకొని భర్త మీద పోయబోయింది.

అంత నిద్రలోను పెళ్ళాం మనసును గ్రహించాడో ఏమో అమాంతం అల్లుకు పోయాడు ఆమెను. ❋